


# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

- వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు
- భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో
- రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్

9







**మేడ్చల్-(నవభూమి బ్యూరో** - రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర




# హైటెక్ సిటీలో వ్యభిచార ముఠా గుట్టు రట్టు

- విదేశీ మహిళలతో సహా 9 మంది పట్టివేత
- ఓయో రూమ్స్, హోటళ్లలో వ్యభిచారం
- నిర్వాహకులతో సహా మొత్తం 9 మంది అరెస్ట్

7

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 14:** హైటెక్ సిటీలో హోటల్లో హోటల్లలో విదేశీ మహిళలతో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టయింది. ఇద్దరు విదేశీ యువతులతో సహా మొత్తం తొమ్మిది మంది మహిళలు పట్టుబడ్డారు. 9 మంది నిర్వాహకులను సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ.హెచ్.టి.యు.) భారీ ఆపరేషన్ నిర్వహించి ఈ చట్ట వ్యతిరేక దందాను బట్టబయలు చేసింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్వత నగర్ ప్రాంతంలోని గాయత్రినగర్ లో గల బీఎస్ఆర్ సూపర్ లగ్జరీ అండ్ లివింగ్ హోటల్ పై గురువారం పోలీసులు దాడి చేశారు. ఇద్దరు విదేశీ మహిళలతో సహా మొత్తం 9 మంది బాధితురాళ్లను పోలీసులు రక్షించారు. పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన ఇద్దరేసి చొప్పున, జార?ండ్, హర్యాణా, పంజాబ్ రాష్ట్రాల నుంచి ఒక్కరు చొప్పున పట్టుబడ్డారు. ఒక ఉజ్బెకిస్తాన్ దేశస్థురాలు, ఒక తుర్క్మెనిస్తాన్ దేశస్థురాలు దొరికిపోయారు.

ఇతర దేశాలు ఇతర రాష్ట్రాల నుంచి యువతులను రప్పించి వ్యభిచారం నడిపిస్తున్న హేమర్ సింగ్ అలియాస్ అమిద్ సింగ్, సూపర్వైజర్ తమ్మి శ్రీనివాస్, విటులైన పోకల వెంకటేశ్వర్లు, బెక్మెతోవ గుల్షత్, రఖ్మనోవ మలిక అలియాస్ లొవినా బొర, లక్ష్మణ్ తూము, ఆకాశ్ బజాజ్, గోరా మహమ్మద్ వసీమ్, కె.పార్థిబన్ లను పోలీస్ అరెస్ట్ చేశారు. నిందితులు వివిధ రాష్ట్రాలు, విదేశాల నుండి యువతులను తెప్పించి లోకాంటో, స్కొక్కా వంటి వెబ్ సైట్ల ద్వారా ప్రకటనలిస్తూ, ఫోన్, వాట్సాప్ ద్వారా కస్టమర్లను సంప్రదించి హోటళ్లు, ఓయో రూమ్స్ లలో వేశ్యవృత్తికి పాల్పడేటట్లు ఏర్పాట్లు చేసేవారని పోలీసులు



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థులకు, ఉపాధ్యాయులకు
తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
NORTH CITY HIGH SCHOOL
BHARATH DOCUMENT WRITERS
ADITHYA PHARMACY
Suraram 'X' Road. Ph: 9247220606
Lion శ్రీ కోల వెంకటేష్ ముదిరాజ్
కరస్పాండెంట్, నార్త్ సిటీ హై స్కూల్

# సహకార సంఘాల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు హర్షణీయం

## టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 14 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పాలకవర్గాల పదవి కాలం పొడిగింపు పట్ల తెలంగాణ కోఆపరేటివ్ ఏపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య హర్షం వ్యక్తం చేశారు. సహకార సంఘాలు, కో ఆపరేటివ్ బ్యాంకుల పదవి కాలం ఆరు నెలలు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్యలు మాట్లాడుతూ సహకార సంఘాలు, కోఆపరేటివ్ బ్యాంకుల పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వానికి విన్నవించిన వెంటనే స్పందించి పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సహకార సంఘాల పదవీ కాలం పొడిగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలకు, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాలకు అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంఘాల బలోపేతానికి రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ కవి అందెశ్రీ



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ కవి అందెశ్రీ

# కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ గురువారం కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ యాదవ్, పోలీస్ సిబ్బంది, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి మాత్రమే కాకుండా, ప్రతి కార్యాలయంలోనూ జాతీయ జెండాను ఎగురవేయాలని కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగగాథలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, బ్రిటిష్ బానిసత్వం నుండి స్వేచ్ఛ వాయువుల వరకు సాగిన పోరాట చరిత్రను గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన 'హర్ ఘర్ తిరంగ్' కార్యక్రమం జాతీయ ఐక్యతకు దారితీస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి, సందీప్, నాయకులు విశాల్, జయరాం, పవన్, రంజిత్, మహిళా కానిస్టేబుల్ సంగీత, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఓక్రిడ్జ్ స్కూల్‌పై జీహెచ్ఎంసీ కొరడా..

- రోడ్డుపై పాఠశాల బస్సుల అక్రమ పార్కింగ్
- ఖాజాగూడలో అర కిలో మీటర్ ట్రాఫిక్ జామ్
- నోటీసు జారీ చేసిన శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 14:** ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొరఢా ఝుళిపించింది. ప్రధాన రహదారిపై పాఠశాల బస్సులు అక్రమంగా పార్కింగ్ చేసినందుకు శ్రీముఖం పంపించింది. మూడు రోజుల్లో వివరణ ఇవ్వకుంటే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వివరాలలోకి వెళితే... ఔటర్ రింగ్ రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థలకు నిలయమైన ఐటీ జోన్ కు వెళ్లే ప్రధాన రహదారిలో ఖాజాగూడ వద్ద ఓ క్రేజీ ఇంటర్నేషనల్ స్కూల్ ఉంది. ఆ పాఠశాలకు సంబంధించిన బస్సులు వాహనాలు విద్యార్థుల కోసం వచ్చి వెళ్లే కార్లను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఈ అక్రమ పార్కింగ్ వల్ల అర కిలోమీటర్ మేర అటు ఇటు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు సైతం రద్దీని నివారించలేక నానా తంటాలు పడుతున్నారు. పోకిరి ఓం క్రెడిట్ స్కూల్ అక్రమ పార్కింగ్ వ్యవహారంపై జిహెచ్ఎంసికి భారీ సంఖ్యలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్-20 డిప్యూటీ కమీషనర్ డి.శశిరేఖ గురువారం పాఠశాల యాజమాన్యానికి నోటీసు జారీ చేసింది. జిహెచ్ఎంసి చట్టం-1955, టిజి-బిపాస్ చట్టం-2020 ప్రకారం నోటీసు జారీ చేశారు. ప్రజలకు సంబంధించిన ఆస్తులను ఆక్రమించడం, రోడ్లపై అక్రమంగా వాహనాలను నిలపడం, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలిగించడం లాంటి చర్యలు జిహెచ్ఎంసి యాక్ట్ 1955 నిబంధనలు, సెక్షన్ 405, టీజీ-బిపాస్ యాక్ట్ 2020 ప్రకారం ఉల్లంఘనలకు పాల్పడినట్టుగా పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం వెంటనే వాహనాలను రహదారిపై నుంచి తొలగించి, ఇకపై రహదారులను పార్కింగ్ కోసం వాడకూడదని ఆదేశించారు. ఈ నోటీసు అందుకున్న మూడు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని హెచ్చరించారు. వీటిని పాటించకపోతే వాహనాలను పక్కకు తొలగించడం, సీజ్ చేయడం, జరిమానాలు వేయడం, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని షోకాజ్ నోటీసులో స్పష్టం చేశారు.

## దేశంలో ఏ రాష్ట్రంలోను యూరియా కొరత లేదు అనడం

# రామచంద్రరావు సమాచారలోపానికి నిదర్శనం

- మంత్రి తుమ్మల

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14 :** - రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం లేదు - మంత్రి తుమ్మల

- రాష్ట్రానికి కేటాయించిన యూరియాను కేటాయింపుల ప్రకారం కేంద్రం సరఫరా చేయలేదు - మంత్రి తుమ్మల

- యూరియా కొరత మన రాష్ట్రంలోనే కాదు.. మన పక్క రాష్ట్రాల్లోను ఉంది - మంత్రి తుమ్మల

- పూర్తి వివరాలు మీకు లేఖ ద్వారా అందచేస్తున్నాను - మంత్రి తుమ్మల

- రామచంద్రరావు కేంద్రం ఇచ్చినట్టు మీ దగ్గర వివరాలు ఉంటే చెప్పండి - మంత్రి తుమ్మల - మీది రైతు మిత్ర ప్రభుత్వం కాదు, రైతు శత్రు ప్రభుత్వం - మంత్రి తుమ్మల స్వయంగా కేంద్రమంత్రి నడ్డా ని రెండు సార్లు కలిసాను

దేశంలో ఏ రాష్ట్రంలోను యూరియా కొరత లేదని, రాష్ట్ర ప్రభుత్వమే కృత్రిమ కొరత సృష్టిస్తోందని రామచంద్రరావు చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం ఎంత యూరియా కేటాయించింది, ఎంత సరఫరా చేసింది అనే వాస్తవాలను ముందుగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. కేవలం తెలంగాణలోనే కాదు, పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కూడా యూరియా కొరత ఉందని తెలిపారు. రైతు మిత్ర ప్రభుత్వం కాదని, రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. కేంద్రం రాష్ట్ర అవసరాలకు మించి యూరియా ఇచ్చిందని, కానీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు పంపిణీ చేయలేకపోయిందని విమర్శించడం శోచనీయమని, అర్ధరహితమని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఇలాంటి ఆరోపణలు తెలంగాణ బీజేపీ పార్టీకి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని శంకింప చేస్తున్నాయని అన్నారు. ముందుగా అన్ని వివరాలు తెలుసుకొని సీబీఐ ఎంక్వైరీల వంటి ప్రగల్భాలు పలకాలని ఆయన హితవు పలికారు. మళ్లీ మీ అవగాహనా కోసం, భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడేముందు తెలుసుకొని మాట్లాడుతారని ఆశిస్తున్నాను మరోసారి పూర్తి వివరాల మరోసారి ఇస్తున్నాను.

ఎప్రిల్ నెలవరకు ఉన్న రాష్ట్రంలో ఉన్న నిల్వలు - 1.92

ఎప్రిల్ నెలలో కేటాయించింది 1.70 , సరఫరా చేసింది 1.21

మే నెలలో కేటాయించింది 1.60 , సరఫరా చేసింది 0.88

జూన్ నెలలో కేటాయించింది 1.70 , సరఫరా చేసింది 0.98

జులై నెలలో కేటాయించింది 1.60 , సరఫరా చేసింది 1.43

ఆగస్టు నెలలో కేటాయించింది 1.70 సరఫరా చేసింది 0.62

ఎప్రిల్ నుండి ఆగస్టు నెల వరకు కేంద్రం రాష్ట్రానికి కేటాయించింది 8.30 అయితే సరఫరా చేసింది కేవలం 5.12 మాత్రమే. అంటే ఆగస్టు నెల వరకు మన రాష్ట్రానికి రావాల్సిన యూరియా కంటే 3.20 యూరియా తక్కువగా సరఫరా చేసింది కేంద్ర ప్రభుత్వం. ఇంతకుముందు ఉన్న నిల్వలు కలుపుంటే మొత్తం 7.04 యూరియా రైతులకు అందుబాటులో ఉంచి, జిల్లాల వారిగా కేటాయింపులు చేశాము. ఇందులో ఇప్పటివరకు రైతులు 6.52 యూరియాను కొనుగోలు చేయగా, ప్రస్తుతం 0.76 యూరియా అందుబాటులో ఉంది. ఇవి యూరియాకు సంబంధించిన అసలైన వివరాలు. మీ దగ్గర ఏమైనా వివరాలు ఉంటే ఇవ్వండి. అంతేకాని నరం లేని నాలుకతో ఏదో నోటికొచ్చింది మాట్లడకండి అని మంత్రి తుమ్మల దుయ్యబట్టారు. కేంద్రం ఇచ్చిన యూరియాను జిల్లాల వారిగా కేటాయించుకుంటూ, అప్పటికే రాష్ట్రం వద్ద నిల్వ ఉన్న యూరియాను వాడుకుంటూ ఇప్పటివరకు సర్దుబాటు చేయడం జరిగింది. ఇదేదో మా ప్రభుత్వం కావాలని కృత్రిమ కొరత సృష్టించడం కాదు. కేంద్రం కొన్ని రాష్ట్రాల పట్ల సవతి ప్రేమను చూపిస్తూ, కావాలని కేంద్రం సృష్టిస్తున్న కొరత అని అన్నారు. కాకుంటే పెట్టుకున్న బాధలేదు కానీ, కేంద్ర మంత్రిత్వ శాఖా స్వయంగా నిర్వహిస్తున్న పోర్టల్ లో ఏ రాష్ట్రానికి ఎన్ని ఎరువులు ఎన్ని వచ్చాయో డీలర్ తో సహా, కంపెనీతో సహా వివరాలు ఉంటాయన్న విషయం కూడా తెలియకుండా సిబిఐ తో ఎంక్వయిరీ అని మాట్లాడటం వారికి ఉన్న అజ్ఞానం బయట పెట్టుకోవడమే. ఇప్పటికే లెక్కలతో సహా ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి, సహాయ మంత్రి బండి సంజయ్‌కి తెలిపనా, అదేవిధంగా మా అధికారులు కేంద్ర అధికారులను కలిసినా, నేను, రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు కేంద్ర ఎరువుల రసాయన మంత్రి జెపి.నడ్డా కి అభ్యర్థించినా, కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల కర్కశ మనస్థత్వంతో ప్రవర్తిస్తుందని అన్నారు. ఇప్పటికైనా సీబీఐ ఎంక్వైరీలు లాంటి ప్రగల్భాలు పలకడం మానుకొని, రాష్ట్ర రైతుల ప్రయోజనార్థం రాష్ట్రానికి రావాల్సిన యూరియాను త్వరగా తెప్పించాలని కోరుతున్నానని అన్నారు

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కవిత శుక్రవారం కలువనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌కు కవిత చేరుకోనున్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం కవిత చిన్న కుమారుడు ఆర్య అమెరికాకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ దంపతుల ఆశీర్వాదం కోసం ఫాంహౌస్‌కు కవిత కుటుంబ సభ్యులు వెళ్లనున్నారు. అయితే.. కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ లీక్ తర్వాత కవితను కేసీఆర్, కేటీఆర్‌లు దూరం పెట్టారన్న సంగతి తెలిసిందే. ఆ తరువాత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ సమయంలో ఫాంహౌస్‌కు కవిత వెళ్లింది. అనంతరం వారితో ఎలాంటి సంప్రదింపులు జరగపలేదు. అదే సమయంలో జాగృతి యాక్టివిటీ స్పీడ్ పెంచింది కవిత. ఈ నేపథ్యంలో కేసీఆర్‌తో కవిత కుటుంబ సభ్యుల భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్‌గా చల్లా ప్రభాకర్



**కాప్రా, ఆగస్టు14,(నవభూమి న్యూస్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్‌గా చల్లా ప్రభాకర్ ను నియమించారు. గురువారం హబ్సిగూడ సుప్రభాత్ హోటల్‌లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ స్థాయి గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో పార్లమెంట్ ఇన్చార్జి నాయని బుచ్చిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ప్రభాకర్ మాట్లాడుతూ. మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా పనిచేసి హిందుత్వ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు బాధ్యత రావడానికి సహకరించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, కార్యదర్శి రమేష్ బాబు, ఓ బి సి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కేంద్ర కమిటీ సభ్యులు రేవల్లి రాజులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఉడుత నవీన్, ఫణిందర్, గౌనె శ్రీకాంత్, రవీందర్ గౌడ్, రూత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# భరత్‌నగర్‌లో జాతీయ పతాకావిష్కరణ

### విజయవంతం చేయాలనిడాక్టర్ పి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు వాకింగ్ గ్రౌండ్ (శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ వాకింగ్ గ్రౌండ్)లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరగనున్నది. సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సీఐ ఈ పతాకావిష్కరణ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్లు సహా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి పిలుపునిచ్చారు

# అనిశెట్టి రజిత మరణం బాధాకరం

### ప్రముఖ రచయిత్రి రమాదేవి కులకర్ణి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14:** తెలంగాణ ప్రముఖ రచయిత్రి అనిశెట్టి రచయిత మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కణిక సాహిత్య, సామాజిక సేవ, విద్యారంగ వేదిక, అధ్యక్షురాలు మోటివేషన్ స్పీకర్, రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు.కణిక సభ్యులు విజయ, సత్య నీలిమ, పొర్ల వేణుగోపాల్, వరలక్ష్మి, సుధా, సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, గిరిజారాణి, కృష్ణకుమారి, శ్రీనివాస చారి, కవులు కవయిత్రిలు రజిత మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ నుండి సమాజం పట్ల ఒక స్పష్టమైన అవగాహన బలమైన కవిత్వం రాసిన కవయిత్రి అని చెప్పి అనిశెట్టి రజిత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో ప్రజలపై అమలైన నిర్బంధం,అణిచివేత, వివక్ష, అసమానతులకు వ్యతిరేకంగా, స్త్రీలపై అమలైన వివక్షకు వ్యతిరేకంగా రజిత గొప్ప కవిత్వం రాశారున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం భాగస్వాములై రాష్ట్రం కోసం మద్దతుగా కవిత్వాలు, వ్యాసాలు, కథలు కూడా రాశారు అని అన్నారు





# జేఎన్‌టీయూహెచ్‌లో బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవం

■ రెండో రోజు ఘనంగా నిర్వహించిన వేడుకలు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** నానబెట్టిన గోధుమలను మట్టి తో కూడిన తీజ్ బుట్టలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా బంజారా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బంజారా సాంప్రదాయ నృత్యాలు, పాటలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పండుగ వాతావరణం తో విశ్వవిద్యాలయ ప్రాంగణం అంతా ఉత్సాహభరితంగా మారింది. ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థి సంఘం యూనివర్సిటీ అధ్యక్షుడు దేవావత్ శ్రీకాంత్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి నాయక్, ఉపాధ్యక్షులు గౌతమ్ నాయక్, జగన్, విష్ణు, మహేష్, ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్, అలాగే జేఎన్‌టీయూహెచ్ తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు వైశాలి, సంధ్య, జి.కళ్యాణి,కుశ్వేత, అనుష, నీరజ, తేజస్విని, మీనా, మాధురి, ఝాన్సీ, సావిత్రి, నిఖిత, గిరిజ, ఉమ, పూజా లు తీజ్ ఉత్సవ ఏర్పాట్లలో చురుకుగా సహకరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలు రఘురామ్, గణేష్, పవన్, క్రీడల సమన్వయకర్త నాయక్ ప్రధాన భూమిక వహించారు. జేఎన్‌టీయూహెచ్ లో తీజ్ పండుగ రెండో రోజు ముఖ్య అతిథులుగా బీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ నాయక్, ఆకాష్ నాయక్, శశి నాయక్, సురేష్ నాయక్ పాల్గొన్నారు. సభ్యుల సమన్వయ కృషితో తీజ్ పండుగ రెండో రోజు విజయవంతంగా పూర్తయింది. విద్యార్థులు, అధ్యాపకులు, ఆహ్వానితులు కలిసి ఆనందంగా పాల్గొనడం ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా మార్చింది.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కేపీహెచ్‌బీ పోలీసుల సమీక్ష

■ శాంతి భద్రతా సమస్యలు తలెత్తకుండా సూచనలు పాటించాలంటూ రాజశేఖర్ రెడ్డి పిలుపు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** వినాయక చవితి వేడుకలు సజావుగా, శాంతియుతంగా సాగేందుకు కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సెక్టర్ ఎస్ఐలతో కలిసి బుధవారం జరిగిన ఈ సమావేశంలో సుమారు 200 మంది కాలనీవాసులు, గణేష్ ఉత్సవ సమితుల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ నిబంధనలు, భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందుగా పోలీసు అనుమతి తీసుకోవడం, మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వడం, శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం కలిగించే పదార్థాలను ఉపయోగించకుండా చూడాలని తెలిపారు. నిమజ్జన శోభాయాత్రలో మ్యూజిక్ సిస్టమ్స్ వినియోగం, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల క్రమపద్ధతి, నిబంధనల ప్రకారం సమయానికి నిమజ్జనం జరగాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజలు తమ సూచనలు, అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు, నిమజ్జన మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సదుపాయాలపై పోలీసులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వినాయక చవితి సమయంలో శాంతి భద్రతా సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలంటూ రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎఐసిసి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

■ ఓటరు జాబితా అడిగితే రాహుల్ గాంధీపై పోలీసు కేసులు

■ దేశంలో బిజెపి నియంత పాలన, ప్రజాస్వామ్యం పై దాడి

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14 :** ఈ దేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఓటరు జాబితాలో జరిగిన అవకతవకలు, ప్రజలకు ఓటరు జాబితా సాఫ్ట్ కాపీ అందుబాటులో ఉంచాలని అడిగినందుకు ఆయనపై పోలీసు కేసులు నమోదు చేస్తున్నారని అందుకు నిరసనగా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏఐసిసి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బతికి ఉన్నవారిని చనిపోయినట్లుగా, ఉన్న ఓటర్లను లేనట్లుగా చూపిన ఓటరు లిస్ట్ పై సమగ్ర దర్యాప్తు జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని తెలిపారు. ఎన్నికల కమిషన్ వ్యవహారం, కేంద్ర ప్రభుత్వ వైఖరి పై వాస్తవాలు వివరించేందుకు దేశవ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం అంటే ఓటు హక్కును కాపాడుకోవడమే, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇవాళ దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి కూటమి ఏదో రకంగా రాజ్యాంగానికి తూట్లు పొడిచి నియంత పాలన ఈ దేశంలో తీసుకురావాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బిజెపి పాలన తీరు ప్రజాస్వామ్యం పై దాడి, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన, రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బిజెపికి లొంగిపోయి వాస్తవాలు బయటపెట్టడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఈ దేశంలోని ప్రతి పౌరుడు ముందుకు రావాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు పుచ్చకాయల వీరభద్రం, బేబీ స్వర్ణకుమారి, దొబ్బల సౌజన్య, ఆర్టిఏ సభ్యుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి పార్టీ నేతలు కొవ్వొత్తులతో జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు.

## ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఇటీవల రాహుల్ సిప్లిగంజ్ కు రూ. కోటి నగదు ప్రోత్సాహకం అందించిన ప్రభుత్వం ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్.

## తాగి వాహనం నడిపిన నలుగురికి జైలు శిక్ష




**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురికి కూకట్‌పల్లిలోని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రత్యేక న్యాయమూర్తి గురువారం రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారు. ఇటీవల కూకట్‌పల్లి ట్రాఫిక్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవింగ్ ప్రత్యేక డ్రైవ్‌లో వీరు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రజా భద్రతకు ముప్పు కలిగించే చర్య అని కోర్టు వ్యాఖ్యానించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడంలో ఇటువంటి డ్రైవ్‌లు ముఖ్యపాత్ర పోషిస్తాయని కూకట్‌పల్లి ట్రాఫిక్‌స్టేషన్ ఎస్ హెచ్ఓ ముత్తు యాదవ్ తెలిపారు. రాబోయే వారాల్లో రోడ్డు భద్రతా చట్టాల అమలుకు కఠినమైన చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## విభజన గాయాల స్మృతిదినం, నల్లబ్యాడ్జీలతో నిరసన

**మేడ్చల్ - ఆగష్టు 14:(నవభూమి ప్రతినిధి)** హర్ ఘర్ తిరంగా యాత్ర అభియాన్ లో భాగంగా ఈరోజు సాయంత్రం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా లో విభజన గాయాల స్మృతి భారత దేశ విభజనసమయంలోజరిగినమారణహోమానికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి అనంతరం జాతీయ జండా పంపిణి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు పాడిగం వీరేశం, సహకోశాధికారి పవన్ సింగ్, సినియర్ నాయకులుమడిపడిగాఆంజనేయులు, గడీల శశికాంత్ రెడ్డి, సునీల్ బూత్ అధ్యక్షులు కిరణ్ కుమార్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలి

- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్‌కు మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి విన్నపం

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** రాష్ట్రంలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం వేయాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ కు మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి విన్నవించింది. గురువారంనాడు అఫ్జల్ గంజ్ లోని రాష్ట్ర సెంట్రల్ గ్రంథాలయ సంస్థ లో చైర్మన్ డాక్టర్ రియాజ్ ను మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి బృందం కలిసి చర్చించింది. ఎఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభ కాంగ్రెస్ పక్ష నేత మల్లి కార్జున ఖర్గే దేశ వ్యాప్తంగా మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలని రాజ్యసభలో డిమాండ్ చేశారని గుర్తు చెయడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలో వున్న కర్ణాటక లో సైతం చేశారని రియాజ్ కు ప్రతినిధి బృందం వివరించినది.తెలంగాణ లో మూఢనమ్మకాల పేరుతో హత్యలు,దాడులు పెరుగుతున్నందున మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ విజ్ఞాన దర్శిని రమేష్, టిపిఎస్ కె ప్రతినిధి జి.రాముల,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జనవిజ్ఞాన వేదిక జాతీయ అద్యక్షురాలు స్వరాజ్య లక్ష్మీ, మానవ వికాస వేదిక నాయకులు నాగేశ్వరరావు, శోభ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 20 న రాష్ట్ర సదస్సు డా.నరేంద్ర దభోల్కర్ వర్ధంతి ఆగస్టు 20 సందర్భంగా మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సమితి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి రావాలని సిపిఐ యంఎల్ (మాస్ లైన్),సిపిఐ యం.ఎల్ అగ్ర నేతలు ప్రదీప్,గొవర్దన్ ,సిపిఐయం జాతీయ నాయకులు బివి .రాఘవులు,సిపిఐ యం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ లను కలిసి మూఢనమ్మకాల నిర్మూలన చట్టం ఆవశ్యకత ను వివరించాం. ఈ నెల 20 నాడు హైద్రబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన సదస్సు విజయవం చేయాలని సంస్థ నాయకులు రమేష్,శంకర్ లు తెలిపారు.









# సింగరేణి అనుబంధ సంస్థ ప్రపంచంతో పోటీపడాలి

- సంస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం
- విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14:** ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్) ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో తదుపరి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తాం వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తాం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని తెలిపారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలి, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలి, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు. కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచనలతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందని తెలిపారు. ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్ కు అవసరమైన కొత్త యంత్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదు, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని మాదిరిగా పనిచేస్తుందని, థర్మల్ పవర్ స్టేషన్స్ కు అవసరమైన యంత్రాలు, యంత్రాల మరమ్మత్తు చేస్తుందని, ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.









## సోమాజిగూడలోని సాంస్కృతిక భవన్ రాజ్‌భవన్‌లో ఉచిత శస్త్రచికిత్స, ఆరోగ్య శిబిరం



**ఖైరతాబాద్ ఆగస్టు 14(నవభూమి ప్రతినిధి)** మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మార్గదర్శకత్వంలో రాజ్‌భవన్, డిసేబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ మరియు రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ మరియు అగర్వాల్ సేవాదళ్ బద్రివిషెల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్, మహావీర్ వికలంగ్ సహాయత సమితి, రామ్‌దేవ్ రావు హాస్పిటల్ ట్రస్ట్. గౌరవనీయులైన గవర్నర్ శ్రీ గిష్ణు దేవ్ వర్మ మరియు వికలాంగులు మరియు సామాజిక సాధికారత మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మార్గదర్శకత్వంలో రాజ్‌భవన్, డిసేబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ మరియు రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ మరియు అగర్వాల్ సేవాదళ్ బద్రివిషెల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్, మహావీర్ వికలంగ్ సహాయత సమితి, రామ్‌దేవ్ రావు హాస్పిటల్ ట్రస్ట్. 18.8.25న ఉదయం 8 గంటల నుండి సోమాజిగూడలోని సాంస్కృతిక భవన్ రాజ్‌భవన్‌లో ఉచిత శస్త్రచికిత్స మరియు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌భాస్కర్ ఆర్గ్ చైర్మన్, ఎం బీమ్ రెడ్డి చైర్మన్ ఐఆర్‌సిఎస్ హైదరాబాద్. డాక్టర్ కీర్తన నారి ఫౌండేషన్. డాక్టర్ కమలకర్ కె. శరద్ పిట్టి. జన జాగృతి.తెలంగాణ అంతటా వికలాంగులను డిసేబుల్ కార్పొరేషన్ తెలంగాణ ప్రభుత్వం సమీకరిస్తుంది. కృత్రిమ అవయవాలు కాలిపర్లు మరియు వికలాంగుల వైకల్యాల ఉచిత శస్త్రచికిత్స దిద్దుబాటు మరియు సాధారణ ఆరోగ్య శిబిరం. ఉచిత ఔషధం ఉచిత ప్రయోగశాల పరీక్షలు కంటి చెకప్ అద్దాలు అందించబడతాయి. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని వికలాంగులు ఉచిత ఆరోగ్య శిబిరానికి హాజరై సేవలను ఉపయోగించుకోవాలని మేము అభ్యర్థిస్తున్నాము.

## శ్రీ శ్రీ విజయవాడ కనకదుర్గ దేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్






**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 14:(నవభూమి ప్రతినిధి-** విజయవాడ దుర్గా దేవి అమ్మవారినిమాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక నిర్వహించారు అనంతరం కూన శ్రీశైలం గౌడ ను వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. శ్రీ శ్రీ కనకదుర్గ దేవి దేవస్థానం ఈవో మా

## ఎంపీ వద్దిరాజుకు ప్రముఖ చిత్రకారుడు

# కందునూరి పెయింటింగ్ బహుకరణ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14:** ప్రముఖ చిత్రకారుడు కందునూరి వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు పెయింటింగ్ బహుకరించారు. ఆయిల్ కలర్స్ ఉపయోగించి తన స్వహస్తాలతో కలియుగ ఇష్టదైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి పెయింటింగ్ వేసి గొప్ప దైవభక్తులు ఎంపీ రవిచంద్రకు గురువారం సాయంత్రం అందజేశారు. ఆకర్షణీయంగా ఉన్న ఈ పెయింటింగ్ లో శ్రీమహావిష్ణువు, శ్రీవెంకటేశ్వర స్వామి మూర్తి,గరుడ వాహనం, భూమండలం,కమలం,అనంతవిశ్వం ఇలా సకల లోకాలకు మూలం అయిన స్వామి వారిని చిత్రీకరించారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులుపేట మండలం కొమ్ములవంచ వాస్తవ్యులు భారతమ్మ-స్వర్గీయ రాములు కుమారుడు వెంకటేశ్వర్లు చిన్నతనం నుంచి చిత్రలేఖనం, పెయింటింగ్ పై మక్కువ పెంచుకుని హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి బీఎఫ్ఏ పట్టా పొందారు.ఇంతకుముందు వెంకటేశ్వర్లు ఎంపీ రవిచంద్ర ముఖచిత్రాన్ని పెన్సిల్ ఉపయోగించి అపురూపంగా చిత్రీకరించి బహుకరించడం జరిగింది.అద్భుతంగా చిత్రీకరించిన శ్రీవెంకటేశ్వర స్వామి పెయింటింగ్ ను స్వీకరించిన ఎంపీ వద్దిరాజు చిత్రకారుడు కందునూరి వెంకటేశ్వర్లను అభినందించి శాలువాతో సత్కరించి తన ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,మరికల్ పోత సుధీర్ కుమార్ తదితరులు ఆయన్ను అభినందించారు.వెంకటేశ్వర్లు పెయింటింగ్,చిత్రలేఖనం ఎంపీ వద్దిరాజు క్యాంప్ కార్యాలయాన్ని సందర్శించి వారందరిని విశేషంగా ఆకట్టుకుంది.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

- వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు
- భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14 :-** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# వినాయక నగర్ డివిజన్‌లో జాతీయ

### జెండాలు పంపిణీ చేసిన బిజెపి నేత జక్కుల కిరణ్ ముదిరాజ్



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక నగర్ డివిజన్ లో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా బీజేవైఎం కార్యనిర్వాహణ సభ్యుడు జక్కుల కిరణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ ఆర్.కే. శ్రీనివాస్ , బీజేవైఎం మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్ ముదిరాజ్ లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జక్కుల కిరణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్నపిల్లల్లో దేశ భక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు . ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని కిరణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సంతోష్ మా నగర్ నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ వినాయక నగర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, పూలపల్లి సుందర్ యాదవ్ ,ఉడత నవీన్ పాల్గొన్నారు.

# వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 14:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ ఆఫీసు కౌన్సిల్ హాల్ నందు హెవీ రైన్స్ కారణంగా రాగల 2 రోజుల్లో అధిక వర్షాభావం ఉన్నందువల్ల ముందుగా చేపట్టవలసిన చర్యలపై అన్ని డిపార్ట్మెంట్ల పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్, ఎలక్ట్రికల్, ఇరిగేషన్ తదితర డిపార్ట్మెంట్ ల ఆఫీసర్స్ తో మీటింగ్ నిర్వహించడం జరిగింది, ముఖ్యంగా చెరువులు, ఎఫ్ టి ఎల్ లెవెల్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని, చెరువు కట్టలు తెగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన, అదేవిధంగా ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి ఎక్కువ వర్షాలు ఉన్నప్పుడు గాలికి కరెంటు తీగలు, స్తంభాలు తెగిపడుతుంటాయి కావున సమస్యలుజరగ కుండాచూసుకోవాలని, అదేవిధంగా వానలు ఎక్కువ ఉండి రోడ్ల పైన నీళ్లు పొంగినప్పుడు, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని, చర్చించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్, గండి మైసమ్మ తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ , జీడిమెట్ల ట్రాఫిక్ ఏసీపి ట్రాఫిక్ సిఐ పోలీస్ స్టేషన్ దుండిగల్ సిఐ , దొమ్మర పోచంపల్లి ఎలక్ట్రికల్ ఇంజనీర్ , గండి మైసమ్మ ఇరిగేషన్ ఏఈ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ స్టాప్ పాల్గొన్నారు

# జమలాపురంలో తెలుగుదేశం శ్రేణుల సంబరాలు

**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 14:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందుల జడ్పిటిసిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడంతో మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో పార్టీ మాజీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు వాసిరెడ్డి శివకుమారి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందుల సామేలు ఆధ్వర్యంలోఘనంగా సంబరా లు చేసుకున్నారు.నాయకులు కార్యకర్త లు మిఠాయిలు పంచి,పెద్ద ఎత్తున టపా సులు కాల్చారు.

# గణేష్ మండపాల భద్రతా ఏర్పాట్లపై కూకట్‌పల్లి పోలీసుల సూచనలు

- గణేష్ మండపాల భద్రతా ఏర్పాట్లపై కూకట్‌పల్లి పోలీసుల సూచనలు
- మండపాల నిర్వాహకులకు సూచనలు అందజేసిన ఎస్ హెచ్ఓ సుబ్బారావు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా, భద్రతతో సాగేందుకు కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ప్రత్యేక సమావేశం జరిగింది. కూకట్‌పల్లి ఎస్ హెచ్ఓ సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్ ఐ రామకృష్ణ తో పాటు సబ్ఇన్స్పెక్టర్లు, కాలనీ పెద్దలు, గణేష్ మండపాల నిర్వాహకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ఓ సుబ్బారావు గణేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వివాదాస్పద భూములపై విగ్రహాలు ప్రతిష్ఠించకూడదని, మండప ప్రాంగణంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా ఐఎస్ఐ మార్కు వైర్లు, సర్క్యూట్ బ్రేకర్లను ఉపయోగించాలని, కనెక్షన్లలో జాయింట్లు లేకుండా చూసుకోవాలని చెప్పారు. మండపంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు రాత్రిపూట కూడా ఉండేలా చూడాలని, మద్యం సేవించిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని హెచ్చరించారు. అదనంగా, మండప ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచడం, అలంకరణలు సురక్షితంగా నిర్వహించడం, సందర్శకుల రాకపోకలకు తగిన విధంగా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, అత్యవసర బయటికి వెళ్లే మార్గాలను ఖాళీగా ఉంచడం, వాహనాల రాకపోకలకు మార్గం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే అగ్ని ప్రమాదాల నివారణ కోసం మండపాలలో అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని, మండప సమీపంలో మంటలు వెలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# మున్నూరుకాపు ఆత్మగౌరవ ధర్నా పోస్టర్స్ ఆవిష్కరణ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 14 :**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన పోస్టర్లను ఆవిష్కరించారు.గల్లీ నుంచి ఢిల్లీ వరకు మున్నూరుకాపులలో మరింత చైతన్యాన్ని పాదుగొల్పేందుకు గాను సేన ఆధ్వర్యాన ఈనెల 18వతేదీ నుంచి వచ్చే నెల 6వతేదీ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర సేన కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు.సేన ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ కాటన్ మిల్లు సమీపాన ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఈనెల 18వతేదీ ఉదయం 9:30 గంటలకు పాదయాత్ర మొదలై సెప్టెంబర్ 6న హన్మకొండలో ముగుస్తుందని సేన కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ తెలిపారు.సుమారు 20 రోజుల పాటు జరిగే ఈ పాదయాత్ర మహబూబ్ నగర్, నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాలలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా జరుగనున్న జనగణన,కులగణన సందర్భంగా మున్నూరుకాపులందరూ తప్పనిసరిగా

# కంటోన్మెంట్‌లో హర్ గర్ తిరంగా కార్యక్రమం





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 14:** బిజెపి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక సభ్యుడు బానుక మల్లిఖార్జున్ మాట్లాడుతూ బిజెపి పార్టీ పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా, గురువారం మహనీయుల విగ్రహాలను శుభ్రపరచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు%–%6 అధ్యక్షులు మరియు కార్యకర్తలతో కలిసి మహాత్మనగర్‌లో పాల్గొని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బస్తీ వాసులకు జాతీయ జెండాలను పంపిణీ ఛేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షుడు ప్రతిక్ జైన్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అజయ్ గౌడ్. అభిలాష్, స్వరూప, బారతి,నరేంధర్, బాస్కర్ తదితరులు


# బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి - ప్రీ ఇండిపెండెన్స్ డే వేడుకలు

**బోడుప్పల్, ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 14:** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచ్‌లో గురువారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు ప్రీ ఇండిపెండెన్స్ డే వేడుకలను ఆనందభరితంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు %-% గోపికల వేషధారణలతో చిన్నారులు, విద్యార్థులు విచ్చేసి తమ నృత్యాలు, వినూత్న ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్య ఆకర్షణగా ఉట్టికొట్టే కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. విద్యార్థులు పోటీ పడి మరి ఉట్టిని కొట్టడం ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ గ్రీన్ స్కూల్స్ అంబాసిడర్, విద్యారత్న డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ "ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు కంసుని సంహరించి భూమిపై ధర్మాన్ని స్థాపించడానికి అవతరించారు. ఈ పండుగ మనకు ప్రేమ, ధర్మం, భక్తి అనే విలువలను గుర్తు చేస్తుంది. మనం కూడా ఈ విలువలను మన జీవనంలో ఆచరించాలి" అని సూచించారు. అదే రోజు ప్రీ ప్రైమరీ విభాగం ఆధ్వర్యంలో ప్రీ ఇండిపెండెన్స్ డే కార్యక్రమం కూడా వైభవంగా జరిగింది. చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో రాగా, వారు చేసిన త్యాగాలను చైర్మన్ గారు వివరిస్తూ అందరికీ దేశభక్తి పట్ల గౌరవభావం కలిగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి పాఠశాల ధన్యవాదాలు తెలిపింది.
















# యాచకులకు ఆశ్రమంలో పునరావాసం

- భిక్షాటన నివారణకై పోలీసుల ప్రత్యేక డ్రైవ్
- 19 మందిని ఆశ్రమంలో చేర్పించిన పోలీసులు
- మియాపూర్ పోలీసులకు ప్రజల అభినందనలు







**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 14:** రోడ్లపై భిక్షాటన వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు మియాపూర్ పోలీసులు గురువారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఇన్స్పెక్టర్ పి.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది కలిసి 19 మంది యాచకులను గుర్తించారు. అబ్దుల్లాపూర్ మెట్టు సమీపంలోని లక్ష్మాపూర్ వద్ద ఉన్న ఆలేటి ఆటం వరల్డ్ ఆశ్రమంలో యాచకులను చేర్పించారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సాఫీగా సాగడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ముందుగా యాచకులను గుర్తించి, వారి బాగోగులను అడిగి తెలుసుకుని వారికి నచ్చచెప్పి అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసి ఆశ్రమం నిర్వాహకులకు అప్పగించారు. అటు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం, ఇటు బిక్షాటన చేస్తూ పొట్ట పోసుకుంటున్న అనాథల పట్ల తమ మానవత్వాన్ని చాటి చెప్పిన మియాపూర్ ఇన్స్పెక్టర్ పి.శివ ప్రసాద్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందిని ప్రజలు అభినందించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి









**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 14:(నవభూమి ప్రతినిధి)**గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించే ప్రాంతాన్ని, పరిసరాలలో చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పబ్లిక్ అఫైర్ గౌ. డా. కె. కేశవరావు ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన పిదప, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై సందేశం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వాతంత్ర్య వేడుకలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు, అతిధులకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్ నిర్వహణలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. వేడుకలు సజావుగా సాగే విధంగా మైక్ ఏర్పాటుతో పాటు విద్యుత్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, గ్యాలరీలలో తగినన్ని కుర్చీలను సమకూర్చాలన్నారు, అలాగే స్టేజీని పూలతోసుందరంగతీర్చిదిద్దాలన్నారు. అలాగే ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను సిద్దం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల వారు ఏర్పాటు చేస్తున్న స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజలకు కేసీఆర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్ - ఆగస్టు 14:(నవభూమి ప్రతినిధి)** ఆగస్టు 15న భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. పరాయి పాలన నుంచి దాస్య శృంఖలాలను తెంచుకుని, స్వేచ్ఛా వాయువులతో భరతమాత స్వయంపాలన దిశగా అడుగులేసి 79 ఏళ్లు గడిపోయాయని పేర్కొన్నారు. త్యాగనిరతితో ఎందరో అమరవీరులు, దేశభక్తులు చేసిన ఆత్మార్పణలు మహోన్నతమైనవని కేసీఆర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన బలిదానాలు, త్యాగాల చరిత్రను కేసీఆర్ స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరాన్ని నిరాయుధ, శాంతియుత పద్ధతిలో మహాత్మాగాంధీ నడిపారని కొనియాడారు.

## వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

**(1వపేజీతరువాయి)** జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు మను చౌదరి, జిల్లా డిసిపి పద్మజా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నిన్నటి నుండి జిల్లా తక్కువ వర్షపాతం నమోదయ్యిందని, జిల్లాలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం తో పాటుఈరోజు జిల్లాలో పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు.

# దళితులు జోలికి వేస్తే సహించిలేద్

- అంబేద్కర్ కు పూలమాలవేసి దళితులపై దాడి వారిపై వారిపై చర్యలు తీసుకుంటామని హామి
- ఎన్ఎస్ రాజ్ పై దాడికి ప్రోత్సహించిన వారాల వినోద్ పై చర్య లు తీసుకోవాలి, పోలీసులకు ఫిర్యాదు చేసిన దళిత సంఘాల నాయకులు





**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 14:(నవభూమి ప్రతినిధి)** దళిత నాయకుడు ఎన్ఎస్ రాజు పై దాడిని దళిత సంఘాలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాం దళితుల జోలికి వస్తే ఖబర్దార్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు హెచ్చరిక సూరారం అంబేద్కర్ భవనం వద్ద నివసిస్తున్న దళిత నాయకుడు ఎన్ఎస్ రాజు రాజుపై వారాల వినోద్ అనుచరులు హరీష్ రెడ్డి రమేష్ సూరి దాడి చేశారు అంబేద్కర్ భవన్ వద్ద మూత్ర విసర్జన చేయవద్దని అన్నందుకులంజా కొడకా కులం పేరుతో దూషిస్తూ భవనం ముందే కాదు నీ ఇంటి ముందు మూత్ర పోస్తా ఏం చేసుకుంటారు మాదిగ లంజా కొడుకుల్లారా దుర్భాషలాడుతూ ఇంటి పై కుటుంబ సభ్యులపై దాడి చేశారు హాస్పిటల్ కు వెళితే హాస్పిటల్లో దాడి చేశారు దాడి వారు వారాల వినోద్ అనుచరులపై చర్య ప్ ప్రోత్సహించినవినోద్పైచర్యతీసుకోవాలని ఎస్ హెచ్ ఓ సూరారం పోలీస్ స్టేషన్ సుధీర్ కృష్ణకు విన్నవించారు ఈ సందర్భంగా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్జే.మ్స్ అఖిలభారత రాష్ట్రీయ దళిత అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ ఎంతటి వాడైనా దళితులపై దాడి చేస్తే ప్రతిఘటన దాడీలను చేస్తామని హెచ్చరించారు ,దళితుల జోలికి వస్తే ఖబర్దార్ అన్నారు మేడ్చల్ పోలీస్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ శంకర్ మేడ్చల్ డివిజన్ , ఎస్ హెచ్ ఓ సుధీర్ కృష్ణ స్పందించి స్థల ప్రదర్శన చేసి రాజు పై దాడిని విచారించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని దళిత సంఘాలకు హామీ ఇచ్చారు సిఎం రెవంత్ రెడ్డి ప్రజా పాలనలో దళితులకు న్యాయం చేయాలని అన్నారు .చట్టరీత్యా చర్య తీసుకుంటానని అన్నారు తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు కంపల్సరీ చేస్తామని అన్నారు కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సంగం బూదాల ఆనంద్ బాబుఐక్యవేద నాయకులు కమిటీ ప్రేమ్ కుమార్ బూరుగు రవి నరసింహ జెసి సాంబయ్య ప్రకాష్ అశోక్ మైనారిటీ నాయకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొని ఘనంగా అంబేద్కర్ డాక్టర్ జగ్జీవన్ రావ్ కి మేడ్చల్ ఏసీబీ శంకర్ రెడ్డి రాజ్యాంగాన్ని చట్టాన్ని చట్టాన్ని కాపాడుతానని చట్టపరచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

# కలర్-కోడెడ్ వ్యర్థాల వేరు చేసే బిన్స్ ప్రారంభం

## లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ - దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో కార్యక్రమం

**హైదరాబాద్, ప్రతినిధి–నవభూమి, ఆగస్టు 14:** పర్యావరణ బాధ్యతను చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో పెంపొందించాలనే లక్ష్యంతో దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్‌లో కలర్–కోడ్‌డ్ వెస్ట్ సెగ్రిగేషన్ బిన్స్‌ను ప్రారంభించింది. ఇది స్కూల్ పరిసరాల్లో ఈ ప్రాజెక్ట్ అమలైన మొదటి సందర్భం కావడం విశేషం. విద్యార్థుల్లో వ్యర్థాల వేరు చేయడం, రీసైక్లింగ్, పర్యావరణ అనుకూల జీవన విధానం పట్ల అలవాట్లు పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. చిన్నప్పుడే అలవాటు చేసుకున్న ఈ మంచి పద్ధతులు, భవిష్యత్తులో సమాజానికి ఎంతో ఉపయోగకరంగా మారుతాయి “ఒక చిన్న విత్తనం పెద్ద అరణ్యంగా పెరగగలదుబీ అలానే పిల్లల నుండి మొదలైన చిన్న మార్పు, భవిష్యత్తులో గొప్ప ఫలితాన్ని ఇస్తుంది” అని వ్యవస్థాపకులు రఘుచరణ్ కంచర్ల అన్నారు. వ్యర్థాలను చెత్తగా కాకుండా విలువైన వనరుగా చూస్తోంది. చిన్నస్థాయి సమస్యలైన సిగరెట్ బట్ డిస్పోజల్ నుంచి పెద్దస్థాయి వ్యర్థాల నిర్వహణ వరకు విభిన్న విభాగాల్లో పరిష్కారాలను అందిస్తోంది. ఈ ప్రారంభోత్సవంలో మలక్‌పేట్ ప్రాంతంలో వీక్లీ వెస్ట్ కలెక్షన్ బ్యాగ్స్‌ను కూడా ప్రవేశపెట్టారు. ఈ ప్రాజెక్ట్‌కి గుర్తింపు లభించగా, షార్ట్‌లిస్ట్ అయింది.

ఈ ప్రాజెక్ట్ సంయుక్త జాతుల లక్ష్యాలను నేరుగా సాధించడంలో భాగమవుతుంది.

కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు పర్యావరణాన్ని కాపాడటానికి చిన్నదైనా, పెద్దదైనా చర్య తీసుకునే ప్రతి ఒక్కరూ భాగస్వాములే” అని ప్రతినిధులు తెలిపారు.ట్రస్మా నేషనల్ అడ్వైజర్ డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ “ఈరోజు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్, దిల్‌సుఖ్‌నగర్ 6వ తరగతి విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము. ఇది క్రమంగా తెలంగాణ అంతటా, తరువాత దేశవ్యాప్తంగా విస్తరిస్తుంది. పర్యావరణ బాధ్యత పిల్లల నుంచే మొదలవ్వాలి ౦ వారే రేపటి మార్పు దూతలు” అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ 100% ఉత్సాహంగా పాల్గొని, ప్రతి కలర్ బిన్ ఉపయోగం గురించి తెలుసుకొని, సరిగ్గా వాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి , కోమటి రెడ్డి అభిషేక్ ప్రిన్సిపాల్ మాధవిలకు కృతజ్ఞతలు టీమ్ టీమ్ తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌ను మరిన్ని పాఠశాలల్లో అమలు చేసి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజంలో స్థిరమైన వ్యర్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది.







